ఆదిలాబాద్-మంచిర్యాల

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్

బుధవారం 17 ఏప్రిల్ ,2024,పేజీలు 08






## ప్రతి అంశాన్ని చదివి, అర్థం చేసుకొని, అవగాహన పెంచుకోవాలి

### - జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్




**మంచిర్యాల ప్రతినిధి,ఏప్రిల్16, సూర్య మేజర్ న్యూస్ :**

ప్రభుత్వ ఉద్యోగాల సాధనలో పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న నిరుద్యోగ అభ్యర్థులు ప్రతి అంశాన్ని చదివి, అర్థం చేసుకొని, అవగాహన పెంచుకోవాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులకు ఎ.కె.ఎస్., ఐ.ఎ.ఎస్.అకాడమీ-హైదరాబాద్ ద్వారా అవగాహన, నమూనా / మాదిరి పరీక్షల నిర్వహణపై నిర్వహించిన సదస్సుకు జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా గ్రంథాలయ సంస్థ పర్సన్ ఇన్చార్జ్ బి. రాహుల్, తెలుగు విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. శ్రీనివాసన్, అకాడమీ ప్రతినిధి హర్షలతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహించనున్న వివిధ గ్రూపుల పరీక్షలు, డి.ఎస్.సి., ఇతర ఉద్యోగాలకు సంబంధిత పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులు ఏకాగ్రత, పట్టుదలతో చదవాలని, సివిల్ సర్వీసెస్ పరీక్షల విధి విధానాలు, చదవడంలో అవలంభించే మెళకువలను పాటిస్తూ సిద్ధం కావాలని, ఇందు కొరకు అభ్యర్థులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు జిల్లా యంత్రాంగం తరుపున కల్పించే విధంగా కృషి చేస్తామని తెలిపారు. తరువాయి...2లో

## గుంత తవ్వారు

## .. పూడ్చడం మరిచారు



**మంచిర్యాల టౌన్, ఏప్రిల్ 17,సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా కేంద్రం లోని కాలేజీ రోడ్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ చౌరస్తా లో రోడ్ పైప్ లైన్ మరమ్మత్తు పనుల నిమిత్తం తవ్వి మరల పూడ్చలేదు.కాలేజీ రోడ్ స్కూల్ జోన్ కావడం వలన స్కూల్ పిల్లలతో,బస్సులతో ఎపుడు రద్దిగా ఉంటుంది,పైప్ లైన్ మరమ్మత్తులు ఐపోయాయ,లేదా గుంత పూడ్చడం మర్చిపోయారా అని సందేహం వ్యక్తం చేస్తున్నారు.వారం దాటిన మట్టిని తొలగించకపోవడంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారు.

## వడదెబ్బ తగులకుండా ముందస్తుగా తగు జాగ్రత్తలు తీసుకోవాలి..పభుత్వ వైద్యుడు రమేష్

**మందమర్రి టౌన్, ఏప్రిల్ 16, సూర్య మేజర్ న్యూస్.**

వడదెబ్బ తగులకుండా ప్రజలందరు ముందస్తుగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని మందమర్రి పట్టణ ప్రభుత్వ వైద్యుడు రమేష్ సూచించారు. మంగళవారం మండల పరిధిలోని ఊరు మందమర్రి గ్రామంలో డాక్టర్ రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో ప్రజలకు బిపి, షుగర్, ఓరల్ మౌత్ చెకప్ లు నిర్వహించి తగు గోళీలు అందజేశారు.అనంతరం డాక్టర్ రమేష్ మాట్లాడుతూ వేసవిలో వడదెబ్బ సర్వసాధారణమని అయితే కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా వడదెబ్బకు చెక్ పెట్టొచ్చని తెలిపారు. పెరిగిన ఎండలతో ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతునందున్న ప్రజలందరూ ఉదయం పూట పనులు ముగించుకోవాలని సూచించారు. అదేవిధంగా తరచుగా నీరు త్రాగాలని, అత్యవసరంగా బయటకు వెళ్లాల్సి వస్తే తలకు టోపీ ధరించాలని, కాటన్ దుస్తులు ధరించాలని సూచించారు. వడదెబ్బకు గురైనప్పుడు ఓఆర్ఎస్ ద్రావణం తాగాలని, ఒకవేళ కోలుకోలేనప్పుడు సమీపంలోని ప్రభుత్వ వైద్యశాల కానీ, 108 కాల్ కానీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు డాక్టర్ భవాని, సిహెచ్ఓ కే గంగాధర్, ఏఎన్ఎం లు పద్మావతి, రాజేశ్వరి, హెల్త్ అసిస్టెంట్ రమేష్, ఆశా కార్యకర్తలు భాగ్య, జ్యోతి, సునీత, పద్మ, దేవిక తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలో లోక్ సభ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలి

### జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 16 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలో లోక్ సభ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఎస్. పి.



సురేష్ కుమార్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణులతో కలిసి ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జరగనున్న లోక్ సభ ఎన్నికలు ఎలాంటి అవాంతరాలు, ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా నిర్వహించేలా రాజకీయ పార్టీలు తమ సహకారం అందించాలని తెలిపారు. ఈనెల 18వ తేదీన ఎన్నికల గెజిట్ విడుదలై, నామినేషన్లు, పరిశీలన, ఉపసంహరణ, అభ్యంతరాల స్వీకరణ, తుది జాబితా విడుదల ప్రక్రియ అనంతరం మే 13వ తేదీన పోలింగ్, జూన్ 4వ తేదీన కౌంటింగ్ కార్యక్రమాలు జరుగుతాయని, జూన్ 6వ తేదీ వరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉంటుందని తెలిపారు. తరువాయి..2లో

## జిల్లా వ్యాప్తంగా తాగు నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలి

### - జిల్లా పాలనాధికారి రాజర్షి షా

**అదిలాబాద్ ఎప్రిల్ 16 సూర్య మేజర్ న్యూస్,**

జిల్లా వ్యాప్తంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో రాబోయే రోజుల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా పాలనాధికారి రాజర్షి షా సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా పాలనాధికారి రాజర్షి షా త్రాగునీటి అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ, ప్రజలకు త్రాగునిటీ ఇబ్బందులు రానీయకుండా అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. ఎండలు రోజు రోజుకి ఎక్కువవుతుండడం వల్ల రాబోయే రోజుల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని తాగునీటి సరఫరా ప్రక్రియలో అంతరాయం కలగకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. తాగునీటి పై వచ్చే సమస్యలను యుద్ధప్రాతిపదికన



పరిష్కరించాలని సూచించారు. సమస్యలు ఎక్కువగా ఉన్న హాబిటేశన్ల పై ప్రత్యేక అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఇప్పటికే ఎస్డిఎఫ్, ఓఎన్డిఎం.లో నిధులు మంజూరు చేయడం జరిగిందని , ఇప్పటివరకు ఎన్ని పనులు ప్రారంభించారు, ఎన్ని పనులు పూర్తి చేశారు, వాటి వివరాలు హాబిటేశన్ల వారిగా సంబంధిత అధికారులను అడిగి తెలుసుకొని, ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టి రానున్న రోజుల్లో గ్రామాల్లో, పట్టణాల్లో నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టి నీటి సమస్యలను పరిష్కరించాలని అన్నారు. తరువాయి 5లో

# ప్రతి అంశాన్ని చదివి, అర్థం చేసుకొని, అవగాహన పెంచుకోవాలి

## - జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మొదటి పేజీ తరువాయి...**



ఈ క్రమంలో ఎ.కె.ఎస్., ఐ.ఎ.ఎస్. అకాడమీ–హైదరాబాద్ ద్వారా అందిస్తున్న ఉచిత సేవను సద్వినియోగం చేసుకోవాలని, నమూనా / మాదిరి పరీక్షలకు హాజరై పరీక్షా విధానాన్ని తెలుసుకొని ఉద్యోగాలు సాధించాలని తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ



జిల్లాలోని జిల్లా గ్రంథాలయం, శాఖా గ్రంథాలయాలలో పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థుల కొరకు పత్రికలు, పుస్తకాలు, మెటీరియల్ను అందుబాటులో ఉంచడం జరిగిందని,అభ్యర్థులకు కావలసిన అవసరాలను తమ దృష్టికి తీసుకువచ్చినట్లయితే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.అకాడమి ప్రతినిధి మాట్లాడుతూ నిరుద్యోగ అభ్యర్థులను ప్రోత్సహిస్తూ అకాడమీ తరుపున నమూనా / మాదిరి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని,వారి అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టెలిగ్రామ్,ఇన్స్టాగ్రామ్, యూట్యూబ్లలో అభ్యర్థులక ౹అవసరమైన విషయాలను అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. అనంతరం అకాడమీ ద్వారా గ్రూప్ పరీక్షల సిలబస్ ప్రతులను, నమూనా పరీక్షా పత్రాలను అభ్యర్థులకు అందజేశారు. తెలుగు విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ మాట్లాడుతూ అకాడమీలో చరిత్ర బోధకులు పోటీ పరీక్షలకు ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా వివరిస్తూ చదివే విధానం, కార్యచరణ తెలుపడంతో పాటు నమూనా పోటీ పరీక్షలు వ్రాయవలసిన అవసరంపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎ.వి.ఎన్.రాజు, గ్రంథ పాలకులు ఎస్.మురళి,సిబ్బంది కృతిన్,సంపత్, చక్రవర్తి, జిల్లా గ్రంథాలయం, శాఖా గ్రంథాలయాల అధికారులు, సిబ్బంది, అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ నవమికి ముస్తాబైన సీతా రామాలయాలు

**లక్ష్మణ చాంద: ఏప్రిల్ 16,సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని చామనపల్లి,పీచర గ్రామాలలో శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు. శ్రీరామనవమి సందర్భంగా మంగళవారం రోజున సీతా రామాలయాలను ముస్తాబు చేశారు. చామనపల్లి గ్రామంలోని రామాలయంలో సీతారాముల కళ్యాణం కోసం మహిళలు వడ్ల గింజల నుండి ఒక్కొక్క బియ్యపు గింజలను ఓలిచి తలంబ్రాలను తయారు చేశారు. శ్రీరామనవమి వేడుకలలో భాగంగా మండపాన్ని పూలతో విద్యుత్ దీపాలతో అలంకరించి సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. గ్రామ కమిటీ సభ్యులు శ్రీరామ నవమి జాతర సందర్భంగా వచ్చే భక్తుల సౌకర్యార్థం కోసం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని త్రాగునీటి వసతిని ఏర్పాటు చేశారు. బుధవారం రోజున సీతారాముల కల్యాణోత్సవం, పల్లకి సేవ, అన్నదాన కార్యక్రమం ,రథోత్సవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు గ్రామ కమిటీ సభ్యులు తెలిపారు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కల్యాణోత్సవాన్ని తిలకించి తీర్థ ప్రసాదాలను స్వీకరించాలని వారు తెలిపారు.



# జిల్లాలో లోక్ సభ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలి

## - జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**మొదటి పేజీ తరువాయి...**

రాజకీయ పార్టీలు, ఎన్నికలలో పోటీ చేయు అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఖచ్చితంగా పాటించాలని, ఉల్లంఘనలకు పాల్పడితే భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో ఈ నెల 19వ తేదీన జిల్లా కేంద్రంలోని ఈ. వి. ఎం. గోదాము వద్ద గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈ.వి.ఎం.రాండమైజేషన్ నిర్వహించడం జరుగుతుందని,కేటాయింపు అనంతరం ఆసిఫాబాద్ నియోజకవర్గానికి సంబంధించి జిల్లా కేంద్రంలోని పి. టి. జి. పాఠశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ కు బందోబస్తుతో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను తరలించడం ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను తరలించి భద్రపరచడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 15వ తేదీ వరకు నూతన ఓటరు నమోదు కొరకు అందిన దరఖాస్తులను పరిశీలించి నిబంధనల మేరకు అర్హత గల వారికి పార్లమెంట్ ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఫారం 12 ద్వారా దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎన్నికల ప్రక్రియపై సమాచారం, ఫిర్యాదులు చేసేందుకు సమీకృత జిల్లా కలెక్టరేట్ భవనంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, సి -విజిల్ ద్వారా వచ్చే ఫిర్యాదులను నిర్ణీత సమయంలోగా పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. రాజకీయ పార్టీలు,అభ్యర్థులు ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రకటనలు,సభలు,ర్యాలీలు, సమావేశాల కొరకు 48 గంటల ముందుగా సువిధ యాప్ ద్వారా దరఖాస్తు చేసుకున్నట్లయితే ఎన్నికల నిబంధనల మేరకు అనుమతులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. రాజకీయ పార్టీలు పోలింగ్ కేంద్రాలకు తమ పార్టీ తరపున ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ ఏజెంట్ల వివరాలను అందించాలని, పోలింగ్ సక్రమంగా జరిగేందుకు పోలింగ్ కేంద్రాలలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయడం జరిగిందని, దివ్యాంగులు, వయోవృద్ధులు, గర్భిణుల కొరకు ర్యాంపు, త్రాగునీరు ఇతరత్రా ఏర్పాట్లు చేయడంతో పాటు పోలింగ్ కేంద్రానికి రాలేని 85 సంవత్సరాల వయసు పైబడిన వయోవృద్ధులు, దివ్యాంగులకు హెూం ఓటింగ్ అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. దినపత్రికలు, కేబుల్ ఛానల్ లలో ప్రకటనలు, ప్రచార రథాల కొరకు మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ ద్వారా అనుమతులు పొందాలని తెలిపారు. ఎలాంటి పొరపాట్లు లేని ఎన్నికల నిర్వహణ కొరకు ఎన్నికల ప్రవర్తన నియమావళిని జిల్లాలో ఖచ్చితంగా అమలు చేయడం జరుగుతుందని, రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి లోకేశ్వర్ రావు, ఆసిఫాబాద్ డి.ఎస్.పి. సదయ్య,ఎన్నికల విభాగం అధికారులు, రాజకీయ పార్టీలప్రతినిధులు,సంబంధితఅధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అయోమయంలో జొన్న రైతు

**బోథ్ ఏప్రిల్ 16,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మండల కేంద్రంలో సోమవారం జొన్నల కొనుగోలు కేంద్రం ను పిఏసిఎస్ ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ కేంద్రంలో ఏర్పాటు చేయడం జరిగింది. జొన్న పంట ఎకరానికి గరిష్టంగా 8.85క్వి.గాధరక్వి.లుకు 3100గా ప్రభుత్వం నిర్ణయించింది.కాగా రైతులు మాత్రం తమ చేళ్లలో ఎకరానికి 20 నుంచి 30 క్వింటాళు జొన్న పంట పండగా ప్రభుత్వం కేవలం 8.85 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేయడం సరికాదని, మిగిలిన పంటను ఏంచేయాలనీ తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ప్రభుత్వం 8.85 క్వింటాళ్లు మాత్రమే కొంటే మిగతా పంటను రైతులు దళారులకు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని అప్పుడు దళారులు తమ ఇష్టానుసరం ధరలతో కొంటారని,దీంతో రైతులు పూర్తిగా నష్టపోవలసిన పరిస్థితి ఏర్పడతాయని వాపోయారు.గతంలో కుడా జొన్న పంటను పూర్తిగా ప్రభుత్వం మే కొనుగోలు చేయాలని ఎమ్.ఆర్. ఓ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది , ఇప్పటి కైన ప్రభుత్వం ఈ విషయంలో పునరాలోచించి రైతులకు లాభం కలిగేలా చూడాలని ప్రభుత్వంను డిమాండ్ చేస్తున్నాం.

**స్థానిక రైతు , బోడు . శ్రీనివాస్**



# పార్లమెంట్ అభ్యర్థి విజయమే లక్ష్యంగా పనిచేయాలి

## - బీజేపీ జిల్లా అధ్యక్షులు కూనింటి అంజుకుమార్ రెడ్డి



**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**

పార్లమెంట్ ఎన్నికల్లో అదిలాబాద్ పార్లమెంట్ సీటు ను నరేంద్ర మోడీ ను బహుమతిగా ఇద్దామని బీజేపీ జిల్లా అధ్యక్షులు కూనింటీ అంజు కుమార్ రెడ్డి బీజేపీ శ్రేణులకు పిలుపునిచ్చారు.మంగళ వారం ఖానాపూర్ పట్టణంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి ఎన్నికల ప్రచారం ప్రారంభించారు.ఖానాపూర్ పట్టణంలోని ఇంద్ర నగర్లోని 235 బూత్లో బీజేపీ ఇంటింటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించి,ఓటర్లను చైతన్య పరిచారు.రాబోయే ఎన్నికల్లో బీజేపీ పార్టీకి ఓటు వేసి,బీజేపీ అభ్యర్థి నగేష్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం శ్రీరాం నగర్ లోని రామాలయంలో బీజేపీ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బీజేపీ అసెంబ్లీ కార్యాలయంలో పట్టణ బీజేపీ శాఖ బూత్ కమిటీల అధ్యక్షులకు పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ అంకం మహేందర్,పట్టణ అధ్యక్షులు నాయిని సంతోష్,ఖానాపూర్ మాజీ ఎంపిపి ఆకుల శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శులు దాసరి శ్రీనివాస్,కొండవేని రమేష్,మహిళ మోర్చ అధ్యక్షులు బొప్పారపు సత్యవతి,మైనారిటీ మోర్చ అధ్యక్షులు రుస్తుం,బీజేపీ సీనియర్ నాయకులు దాదే మల్లయ్య,పొద్దుటూరి గోపాల్ రెడ్డి,ఏనుగందుల రవి,తగిలిపెల్లి జీవన్, ఎలిగేటీ వెంకటేష్,లింభాద్రి, తు ప్ప రమేష్,కమలాకర్ బూత్ కమిటీల అధ్యక్షులు కొండవేణి సంతోష్,సుధాకర్,ఎడ్ల రాజేశ్వర్,అదేపురంజిత్,సళ్ళ రవి,సాయి.మేకల నర్సయ్య,పరమేశ్వర్ గౌడ్,గట్టు శ్రీనివాస్,గోవర్ధన్,కొండ ప్రశాంత్,మునుగురి గంరాజం తదితులున్నారు.

## తల్లితండ్రుల జ్ఞాపకార్థం బేంచీల ఏర్పాటు



**బోథ్ ఏప్రిల్ 16,సూర్య మేజర్ న్యూస్**

నాగభూషణం పాఠశాల ప్రదోనపాధ్యాయులు కిషోర్ కుమార్ అమ్మ నాన్న(సుందరమ్మా నాగభూషణం) జ్ఞాపకార్థం గురుకుల పాఠశాల ముందర బెంచీలను ఏర్పాటు చేయడం జరిగింది. గురుకుల పాఠశాల వచ్చే తల్లిదండ్రులకు, బస్సు కోసం ఎదురుచూసే ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా ఉండాలని కుర్చీలు ఏర్పాటు చేయడం జరిగిందని. అలాగే పాదాచారులు కుడా సేదా తీరుతారని తెలిపారు.ఈ కార్యక్రమం లో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ స్వర్ణలత మేడం, నాగభూషణం పాఠశాల ప్రిన్సిపాల్ కిషోర్ కుమార్, రచన మేడం ,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలి

### - డిసిసి విశ్వప్రసాద్ రావ్



**జైనూర్ ఏప్రిల్ 16 సూర్య మేజర్ న్యూస్**

ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సైనికుల్లా పని చేయాలని డిసిసి అధ్యక్షుడు విశ్వప్రసాద్ రావ్ అన్నారు. మంగళవారం జైనూర్ మండల కేంద్రంలో పార్టీ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు ఆదిలాబాద్ ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం ప్రతి ఒక కార్యకర్త వంద ఏనుగుల బలం తో పనిచేసే లా కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసి యుద్ధానికి అడుగులు వేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో, జిల్లా యువజన నాయకుడు దండుగుల శ్రీనివాస్, అసిఫాబాద్ మాజీ మార్కెట్ కమిటీ చెర్మెన్ యండి మునీర్ అహేమద్, జైనూర్ కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షుడు షేక్ ముఖీద్ అహేమద్, జైనూర్ కో అప్షన్ సభ్యులు ఫెరోజ్ ఖాన్, షన్ రైస్ ఫౌండేషన్ అధ్యక్షుడు షేక్ జమీల్, జైనూర్ మండల మాజీ వైస్ ఎంపీపి షేక్ రసీద్, సిర్పూర్-యు , లింగాపూర్ మండల అధ్యక్షులు, నాయకులు అహేమద్ ఖాన్, సయ్యద్ వాషిం, కనక గంగారాం, పెందుర్ ప్రకాష్, సుద్దాల ఆనంద్, సుద్దాల శ్రీనివాస్, షేక్ కయ్యుమ్, షేక్ ఇబ్రహీం బాబ్లు నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## నారీసేన మంచిర్యాల వారి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

**మంచిర్యాల టౌన్, ఏప్రిల్ 16, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల పట్టణం లోని హైటెక్ సిటీ బస్ స్టాప్ వద్ద నారీ సేన మంచిర్యాల వారి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఎండాకాలం ముగిసే వరకు ప్రతిరోజు మజ్జిగ పంపిణీ చేస్తామని సంస్థ సభ్యులు తెలిపారు. కరోనాకాలంలో 21




రోజులు,రోజుకు 120 మంది చొప్పున రెండు పూటలా భోజనం పంపిణీ చేయడం,అలాగే పట్టణంలో వరదల సమయంలో కూడా భోజన వసతి ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రెసిడెంట్ లత బొప్పు,చార్టర్ ప్రెసిడెంట్ శివ కీర్తి,జనరల్ సెక్రెటరీ రోహిణి భావన,జాయింట్ సెక్రెటరీ ఫణి బాలముక్త,వైస్ ప్రెసిడెంట్ బి పుష్ప,పి.ఆర్.ఓ మాధవి టేకుల,లీగల్ అడ్వైజర్ పేరం అలేఖ్య, ట్రెజరర్ జ్యోతి నూనె,తదితరులు పాల్గొన్నారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

### - సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ- ఉట్నూరు ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా

**జైనూర్ ఏప్రిల్ 16 సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వ అధికారులు, ఉపాధ్యాయులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ- ఉట్నూరు ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా అన్నారు. మంగళవారం జిల్లాలోని సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ పరిధిలో గల జైనూర్ మండల కేంద్రంలోని బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను ఆఫీస్ మీద తనిఖీ చేసి పాఠశాల పరిసరాలు,



వంటశాల, తరగతి గదులతో పాటు హాజరు రిజిస్టర్లు, సామాగ్రి నిల్వ రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థిని విద్యార్థులకు పూర్తి సౌకర్యాలతో నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో పాఠశాలలో ఆర్. ఓ.




ప్లాంట్ పని చేయకపోవడం, విద్యార్థులు త్రాగునీటి కోసం ఫిజిక్స్ ఉపాధ్యాయుడితో కలిసి బయటకు వెళ్లడం, పాఠశాలలో హాజరు రిజిస్టర్లు, సామాగ్రి నిలువ రిజిస్టర్ లను సక్రమంగా నిర్వహించకపోవడం వంటి అంశాలను గమనించడం జరిగిందని తెలిపారు. ఈ నేపథ్యంలో విధుల పట్ల నిర్లక్ష్యం, అలసత్వం వహించిన జైనూర్ మండల ఏ.టి.డి.ఓ., పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఫిజిక్స్ ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. విద్యార్థులకు ప్రతిరోజు మెనూ ప్రకారం పౌష్టికాహారాన్ని అందించాలని, సబ్జెక్టుల వారీగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా పాఠశాల ఆవరణ, తరగతి గదులు, వంటశాల, భోజనశాల, మూత్రశాలలు ప్రతిరోజు శుభ్రపరచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలు వేసవి దృష్ట్యా పలు జాగ్రత్తలు తీసుకోవాలి



**కడెం,ఏప్రిల్ 16, సూర్య మేజర్ న్యూస్ :**

గ్రామీణ ఉపాధి హామీ పనులను ప్రజలు సద్వినియోగం చేసుకొని లబ్ది పొందాలని డిఆర్డిఓ పిడి విజయలక్ష్మి సూచించారు. మంగళవారం కడెం మండలంలోని ధర్మాజీపేట్,లింగాపూర్ గ్రామాలలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను అమే పరిశీలించి, పలు సూచనలు చేశారు. అనంతరం ధర్మాజీపేట్ నర్సరీని పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు ఇచ్చారు. ఈ వేసవి దృశ్య కూలీలు వడదెబ్బ తాకకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే పని ప్రాంతంలో నీడ, తాగునీటి సౌకర్యం కల్పించాలని సిబ్బందికి ఆదేశించారు. నర్సరీలో మొక్కల సంరక్షణకు ఈ వేసవిలో ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ జయదేవ్, టిఎ గణేష్,ఎఫ్ఏలు శేఖర్,రాజు ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలు, నేరాల నియంత్రణపై అవగాహన సదస్సు



**కడెం,ఏప్రిల్ 16, సూర్య మేజర్ న్యూస్ :**

కడెం మండలంలోని లింగాపూర్ గ్రామ ప్రజలతో కడెం ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి, మత్తు పదార్థాలు, నేరాల నియంత్రణ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కడెం ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి మాట్లాడుతూ, పిల్లలు క్రమశిక్షణతో నడుచుకునే విధంగా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులది అని అన్నారు. తమ పిల్లలు రోజు ఎటు వెళ్తున్నారు ఏం చేస్తున్నారు అని చూడవలసిన బాధ్యత తల్లిదండ్రులదే అన్నారు.. మైనర్లకు డ్రైవింగ్, లైసెన్స్ లేని వారికి బైకులు, కానీ ట్రాక్టర్ లు కానీ ఇవ్వకూడదని హెచ్చరించారు. యువత మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని హెచ్చరించారు. యువత మంచి మార్గంలో నడుస్తూ ఉన్నత స్థానాలకు ఎదగాలని తెలిపారు. దొంగతనాల పట్ల ప్రజలు జాగ్రత్త ఉండాలి అని అన్నారు. ప్రజలకు ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా పోలీసులు సిద్ధంగా ఉంటారని తెలిపారు.

## మొదటిసారి మహిళా అభ్యర్థి ఉంది ఆమెకే ఓటు వేసి గెలిపించాలి

**తలమడుగు,ఏప్రిల్ 16, సూర్య మేజర్ న్యూస్ :**

అదిలాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా మొదటిసారి మహిళల ను గుర్తించి ఉపాధ్యాయురాలు గొప్ప సంఘసంస్కర్త ఎన్నో సేవలు చేసింది ఆమె సుగుణక్క అని జడ్పిటిసి గోకా గణేష్ రెడ్డి అన్నారు. తలమడుగు మండలంలోని కోసాయి ప్రసిద్ధి హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడి నుంచి కాంగ్రెస్ పార్టీకి





మద్దతుగా మండలంలో జోరుగా ప్రచారాలు కొనసాగించారు కోసాయి దేగామ ఉమ్రి తలమడుగు కొత్తూరు తదితర గ్రామాలలో చేత గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. జడ్పిటిసి గోక గణేష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మహిళలకు ఎంతో ప్రాధాన్యత దక్కిందని ఇప్పుడు పార్లమెంట్ స్థానం కూడా మహిళకే ఇచ్చారని మనం మహిళని గెలిపించుకోవాలని అన్నారు అంతేకాదు ఆరోగ్యారెంటీలు తెలంగాణ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని నిరుపేదలకు చేయూతగా నిలుస్తుందన్నారు. 200 యూనిట్లు కరెంట్ బిల్ 500 కే గ్యాస్, పది లక్షల బీమా త్వరలో మరిన్ని పథకాలు తీసుకొచ్చి రైతులకు కూడా మేలు చేసే దిశగా సీఎం రేవంత్ రెడ్డి ఆలోచిస్తున్నారని కాంగ్రెస్ పార్టీకే ఓటు వేసి పార్లమెంట్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గోక గణేష్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ కళ్యాణం రాజేశ్వర్ మాజీ జడ్పిటిసి బాబన్న నాయకులు రఫిక్ అశోక్ వెంకన్న యాదవ్ సాంబశివు ప్రకాష్ రావు జ్ఞానేశ్వర్ దేవన్న నారాయణ గంగారాం జై రామ్ ఆదివాసి నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

**- సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ- ఉట్నూరు ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా**



**ఆసిఫాబాద్ ప్రతినిది 16ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వ అధికారులు, ఉపాధ్యాయులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ- ఉట్నూరు ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా అన్నారు. మంగళవారం జిల్లాలోని సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ పరిధిలో గల జైనూర్ మండల కేంద్రంలోని బాలికల ఆశ్రమ



ఉన్నత పాఠశాలను ఆఫీస్ మీద తనిఖీ చేసి పాఠశాల పరిసరాలు, వంటశాల, తరగతి గదులతో పాటు హాజరు రిజిస్టర్లు, సామాగ్రి నిల్వ రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థిని విద్యార్థులకు పూర్తి సౌకర్యాలతో నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో పాఠశాలలో ఆర్. ఓ. ప్లాంట్ పని చేయకపోవడం, విద్యార్థులు త్రాగునీటి కోసం ఫిజిక్స్ ఉపాధ్యాయుడితో కలిసి బయటకు వెళ్లడం, పాఠశాలలో హాజరు రిజిస్టర్లు, సామాగ్రి నిలువ రిజిస్టర్ లను సక్రమంగా నిర్వహించకపోవడం వంటి అంశాలను గమనించడం జరిగిందని తెలిపారు. ఈ నేపథ్యంలో విధుల పట్ల నిర్లక్ష్యం, అలసత్వం వహించిన జైనూర్ మండల ఏ. టి. డి. ఓ., పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఫిజిక్స్ ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. విద్యార్థులకు ప్రతిరోజు మెనూ ప్రకారం పౌష్టికాహారాన్ని అందించాలని, సబ్జెక్టుల వారీగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా పాఠశాల ఆవరణ, తరగతి గదులు, వంటశాల, భోజనశాల, మూత్రశాలలు ప్రతిరోజు శుభ్రపరచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నేతకాని హక్కుల పోరాట సమితి మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా జాడి నరేష్ నియామకం.

**మంచిర్యాల టౌన్,ఏప్రిల్ 16, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా నస్పూర్ పట్టణానికి చెందిన జాడి నరేష్ ను మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించినట్టు అ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జనగాం నరేష్ ప్రకటించారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు ఇట్టి పదవి బాధ్యతలు అప్పజెప్పినటువంటి రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ నేతకాని సంఘం బలోపేతానికి కృషి చేస్తాను అని అన్నారు.



# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**- జిల్లా ఎస్పీ సురేష్ కుమార్**



**ఆసిఫాబాద్ ప్రతినిది 16 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్**

యువతను మత్తు పదార్థాలకు బానిస కాకుండా చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని కొమురం భీం ఆసీఫాబాద్ జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్స్ బ్యూరో అధ్వర్యంలో గంజాయి మరియు కల్తీ కల్లు వినియోగం వల్ల జరిగే అనర్థాలపై రూపొందిన వాల్ పోస్టర్‌ను జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. రాష్ట్రంలో గంజాయితో పాటు కల్తీ కల్లు వినియోగం ద్వారా వ్యక్తులతో పాటు సమాజానికి జరిగే నష్టాన్ని తెలిపే విధంగా రూపొందించిన ఈ వాల్ పోస్టర్‌లో గంజాయి, కల్తీ కల్లు విక్రయాలకు పాల్పడితే ఫిర్యాదు చేయాల్సిన టోల్ ఫ్రీ నంబర్‌తో ఈ అవగాహన పోస్టర్లను రూపొందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గంజాయికి బానిసలుగా మారి యువత తమ భవిష్యత్తు నాశనం చేసుకొంటుందని దాని వలన వారి జీవితాలు విచ్ఛిన్నం కావడంతో పాటు తల్లిదండ్రులు మానసిక క్షోభకు గురైవుతున్నారని, గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రజలందరు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గంజాయి, మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడేవారి సమాచారాన్ని ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా వుంచబడుతాయని, గంజాయి రహిత జిల్లా కోసం అధికారులు, సిబ్బంది కృషి చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమములో అడిషనల్ ఎస్పి అడ్మిన్ ప్రభాకర్ రావు, అసిఫాబాద్ డిఎస్పి సదయ్య , అసిఫాబాద్ టౌన్ సీఐ సతీష్ , డిసిఆర్బి సిఐ రమేష్,ఆర్ ఐ అడ్మిన్ పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

# అధిక ధరలకు ఎరువులను విక్రయిస్తే చర్యలు తప్పవు

**- జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రావు**

**వాంకిడి, ఏప్రిల్ 16,సూర్య మేజర్ న్యూస్,**

రైతులకు ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం మండల వ్యవసాయ అధికారి జాడే మిలింద్ కుమార్ తో కలిసి ఎరువుల దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా దుకాణ యజమానులకు పలు సూచనలు చేశారు. ఎరువుల విక్రయాలకు సంబంధించిన రికార్డుల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని అన్నారు. ఎరువులు కొనుగోలు చేసిన రైతులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ధరల కంటే అధిక ధరలకు ఎరువులను విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించిన డీలర్ల లైసెన్సులో రద్దు చేయడం జరుగుతుందని అన్నారు. ఆయన వెంట మండల వ్యవసాయ అధికారి జాడే మిలింద్ కుమార్ ఉన్నారు.



# ఉపాధి హామీ పనులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

**ఇంద్రవెల్లి,16 ఏప్రిల్ ,సూర్య మేజర్ న్యూస్**

ఉపాధి హామీ పనులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని టెక్నికల్ అసిస్టెంట్ విట్టల్ అన్నారు. మంగళవారం మండలంలోని డొంగర్ గావ్ గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలు చేపడుతున్న పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు గ్రామీణ ప్రాంత కూలీలు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లకుండా ఉపాధి హామీ పథకం ప్రవేశపెట్టారన్నారు. ఈ పథకం గ్రామీణ ప్రాంత ప్రజలకు ఒక వరం లాంటిదని, ప్రతి ఒక్కరు సద్వినియోగం




చేసుకోవాలన్నారు. ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకొని త్వరగా పనులను ముగించుకొనిపోవాలని పేర్కొన్నారు. నాణ్యమైన పనులు చేసి మంచి వేతనం పొందాలని ఆయన సూచించారు. ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ మెస్రం ధర్మ ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రింటింగ్ ప్రెస్ యజమానులకు ఎన్నికల దృష్ట్యా సూచనలు చేసిన అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి



**మంచిర్యాల టౌన్, ఏప్రిల్ 16, సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల అసెంబ్లీ సెగ్మెంట్ లోని ప్రింటింగ్ ప్రెస్ యజమానులకు ఎన్నికల దృష్ట్యా వారు పాటించాల్సిన నియమ నిబంధనల గురించి సమావేశం ఏర్పాటు చేసి వారికి నియమ నిబంధనలపై అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ తగు సూచనలు చేసారు. ఎన్నికల మెటీరియల్ ప్రింట్ చేసినప్పుడు తప్పకుండ మెటీరియల్ పైన ప్రింటింగ్ ప్రెస్ పేరు,చిరునామా,తదితర వివరాలు ఉండాలని,రాజకీయ పార్టీల ప్రింటింగ్ మెటీరియల్ తప్పకుండ ఎవరు ప్రింటింగ్ కు ఇస్తున్నారో డిక్లరేషన్ ఇవ్వాలని,ప్రింటింగ్ మెటీరియల్ ప్రింటింగ్ ప్రెస్ వద్ద గిరాక్స్ కాపీలు ఉండాలని,పలు సూచనలు చేసారు. నియమ నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకోబడుననిఅన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ రాములు,ఎన్నికల విభాగం సిబ్బంది,ప్రింటింగ్ ప్రెస్ యజమానులు పాల్గొన్నారు.

అధిక ధరలకు ఎరువులను విక్రయిస్తే చర్యలు తప్పవు ,

## అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యం పట్టివేత

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**

బ్లూ కోట్, పెట్రో కార్ మంగళవారం విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది, అనుమనాస్పదముగా వస్తున్న మహీంద్రా మిని డిసిఎం వాహనమును కొమురం భీమ్ చౌరస్తా వద్ద అపి తనికి చేయాగా అందులో అక్రమంగా ఎలాంటి అనుమతి పత్రములు లేని సుమారు 50 క్వింటల్ల పిడిఎస్ బియ్యం పట్టుకోవడం జరిగినది అని ఖానపూర్ ఎస్సై లైంబద్రి తెలిపారు. ఇట్టి పిడిఎస్ బియ్యం ను తరలిస్తున్న నర్సింగపూర్ గ్రామం కడం మండలానికి చెందిన సంగ వెంకటేష్ మరియు గొల్ల జలపతి అను వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై లింబాద్రీ తెలిపారు.



## జిల్లా వ్యాప్తంగా తాగు నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలి.

### -జిల్లా పాలనాధికారి రాజర్షి షా

మొదటి పేజీ తరువాయి

అనంతరం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి పై సమీక్ష నిర్వహించారు.అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పాఠశాలలో మౌళిక వసతుల కల్పన పనులు కమిటీ తీర్మానం తో జూన్ 10 లోగా పూర్తి చేయాలని, మౌలిక వసతులు అవసరమైన పాఠశాలల్లో ప్రారంభం కానీ పనులు వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు.ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీటి సౌకర్యం, తరగతి గదుల మేజర్, మైనర్ మరమ్మతులు, టాయిలెట్ మరమ్మతులు, బాలికల కోసం అదనపు





టాయిలెట్ల నిర్మాణ పనులు, విద్యుత్ సౌకర్యం, పెయింటింగ్ వంటి మౌలిక వసతుల పర్యవేక్షణ పనులు పాఠశాలలు పునః ప్రారంభమయ్యే లోపు పూర్తి చేయాలనీ అన్నారు .పనులు జరిగే పాఠశాల ప్రధానోపాధ్యాయులు అందుబాటులో వుండాలని ఆదేశించారు .పాఠశాలలో మౌలిక వసతుల పనులు అమ్మ ఆదర్శ కమిటీ ద్వారానే పూర్తి చేయాలన్నారు. ఏఏ పాఠశాలలో ఏఏ పనులు చేపట్టాలో సంబంధిత అధికారులను మండలాల వారీగా అడిగి తెలుసుకున్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో చేపట్టాల్సిన పనుల గురించి కార్యాచరణ రూపొందించుకోవాలని, జిల్లా మండలపరిషత్ ,ఇంజనీరింగ్ అధికారులు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరులు, మండల విద్యాశాఖాధికారులు క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించాలని ఆదేశించారు.గత సమీక్షకి ఇప్పటి వరకు నిర్వహిస్తున్న పురోగతి పై సమీక్షించారు.ఈ సమావేశంలో ఆర్ డబ్లు ఎస్, గ్రిడ్, డిటిడబ్లుఓ,డీపీఓ,డిఈఓ, డీఎల్పీఓ,ఎంపీడీఓలు,ఏఈఓ,ఎంపీవో, ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం

ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :

అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా మంగళ వారం అగ్ని మాపక సిబ్బంది ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించి, అగ్ని ప్రమాదాల నుండి ప్రాణాలను మరియు ఆస్తులను ఎలా కాపాడుకోవాలో వివరించారు . అనుకోకుండా అగ్ని ప్రమాదం సంభవించినపుడు స్థానిక అగ్ని మాపక కేంద్రం 871269922 ను సంప్రదించి సమాచారం అందించాలని అగ్ని మాపక సిబ్బంది తెలిపారు. ఇందులో ఫైర్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, ముచిన్, వెంకటేష్, శంకర్, ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## 18 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం ను పట్టుకున్న పోలీసులు



కాగజ్ నగర్, ఏప్రిల్ 16, సూర్య మేజర్ న్యూస్:

నిరుపేదలకు అందాల్సిన రేషన్ బియ్యం పక్కదారి పడుతున్నాయి. ఇతరుల దగ్గర తక్కువ రేటుకు కొని మహారాష్ట్రకు అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని కాగజ్ నగర్ టౌన్ పోలీసులు మంగళవారం పట్టుకున్నారు.వివరాల్లోకి వెళితే... పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు త్రైబ నగర్ కాలనీ లోని పోస్ట్ ఆఫీస్ పక్కన పీడీఎస్ బియ్యని డిసిఎం వాహనంలో లోడ్ చేసి మహారాష్ట్రకి అక్రమంగా తరలిస్తున్నారన్న సమాచారం మేరకు రైడ్ చేయగా కుక్క రాజేష్ ,రాజక్ రెహమాన్ దగ్గర డిసిఎం వ్యాన్ లో 18 క్వింటల్ల పీడీఎస్ బియ్యం ఉండగా పట్టుకొని ఒకటవ టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించి ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు టౌన్ సీఐ తుత్తురు శంకరయ్య తెలిపారు.

## యూపీఎస్సీ ఫలితాలలో మండల వాసి అరుదైన ర్యాంక్



ఇంద్రవెల్లి,ఏప్రిల్16,సూర్య మేజర్ న్యూస్

దేశంలోనే అత్యున్నత స్థాయి ఉద్యోగాలైన సివిల్ సర్వీసెస్ లో మండలవాసి విజయ కేతనం ఎగరవేశారు. అదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలంలోని ముత్నూర్ గ్రామానికి చెందిన సత్యనారాయణ –గీత దంపతుల కుమారుడు రేకుల్వర్ శుభం సివిల్స్ లో ఆల్ ఇండియా స్థాయిలో 790 సాధించారు. ఈయన కాగజ్ నగర్లోని నవోదయ విద్యాలయంలో పదవ తరగతి పూర్తిచేశారు.అనంతరం అస్సాంలోని గువాహటి ఐఐటీలో సివిల్ ఇంజనీరింగ్ సీటు సాధించారు. తొలి ప్రయత్నంలోనే సివిల్ సర్వీసెస్లో ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయనను కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## కేటీఆర్ కు ఘనస్వాగతం పలికిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

నేరేడిగొండ ఏప్రిల్ 16,సూర్య మేజర్ న్యూస్

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో పార్టీ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొనేందుకు వెళుతున్న బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు నెరడిగొండ మండల సమీపంలోని రోల్ మామడ టోల్ ప్లాజా వద్ద బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ తోపాటు ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జి భూక్యా జాన్సన్ నాయక్ పార్టీ ముఖ్య నేతలు కార్యకర్తలు అక్కడ భారీగా తరలివచ్చి గజమాలతో ఘనస్వాగతం పలికారు.జై తెలంగాణ అంటూ హోరెత్తించారు.పార్టీ శ్రేణులకు కేటీఆర్ అభివాదం చేస్తూ కార్యకర్తల్లో ఫుల్ జోష్



నింపారు.సమావేశం అనంతరం కేటీఆర్ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మండల కేంద్రంలోని స్వగృహంలో రెండు గంటల పాటు వలువురు నేతలతో మాట్లాడి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశానికి ఆదిలాబాద్ జిల్లా పార్లమెంటు పరిధిలోని వివిధ మండల పార్టీ శ్రేణులు అభిమానులు అధిక సంఖ్యలో తరలివెళ్లి సమావేశాన్ని విజయవంతం చేశారు.

## కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థిని గెలిపించండి

### - బోథ్ వారసంతలో ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు



బోథ్ ఏప్రిల్ 16,సూర్య మేజర్ న్యూస్

కాంగ్రెస్ పార్టీ తరఫున ఆదిలాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆత్రం సుగుణ ని భారీ మెజారిటీతో గెలిపించాలని బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోద్దు గంగారెడ్డి కోరారు .అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారంటీ లతోపాటు దేశవ్యాప్తంగా పంచ్ న్యాయాలను ప్రతి ఓటర్ కు చేరే విధంగా పార్టీ ప్రచారం నిర్వహిస్తామని, వంద రోజుల్లో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని ప్రజల ముందు ఉంచి నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించి పార్లమెంటుకు పంపించి ఈ నియోజకవర్గానికి అధిక నిధులు, పలు ప్రాజెక్టులు సాధించుకుంటామని కాంగ్రెస్ శ్రేణులు ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, ఎంపిటిసి సభ్యులు షేక్ నాజర్ అహ్మద్, జి గంగాధర్, భోజన్న, షేక్ అబుద్, మల్యాల అంజయ్య, రహీముద్దీన్, సురేందర్, కురుమే గంగయ్య, పడిగల భోజన్న, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కరీంనగర్ అడ్వకేట్ బార్ అసోసియేషన్ సభ్యులకు సత్కారం



మంచిర్యాల టౌన్, ఏప్రిల్ 16,సూర్య మేజర్ న్యూస్:

కరీంనగర్ జిల్లా అడ్వకేట్ బార్ అసోసియేషన్ నూతన కమిటీ జిల్లా అధ్యక్షుడు పీవీ రాజ్ కుమార్,జనరల్ సెక్రెటరీ మహేందర్ రెడ్డి,వైస్ ప్రెసిడెంట్ రఘువీర్,మెంబర్ కుక్కట్ల కొమరయ్య,లేడీ రిప్రజెంటేటివ్ రేణుక ను మంచిర్యాల్ న్యాయవాది కొట్టే నటేశ్వర్ నూతన గా ఎన్నికైన సందర్భంగా సతకరించి, అభినందనలు తెలిపారు.

## బాసర ట్రిపుల్ ఐటీలో విద్యార్థి ఆత్మహత్య

ముధోల్, ఏప్రిల్16,సూర్య మేజర్ న్యూస్

బాసర ట్రిపుల్ ఐటిలో ఓ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. పియుసీ సెకండియర్ చదువుతున్న బుచ్చుక అరవింద్ సోమవారం రాత్రి హాస్టల్లో ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. విద్యార్థి స్వస్థలం సిద్దిపేట జిల్లా తొగుట మండలం బండారు పల్లి గ్రామం. అరవింద్ మృతదేహాన్నీ నిర్మల్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. హాజరు శాతం తక్కువగా ఉండడంతో ఈ నెలలో జరిగే పరీక్షలకు అధికారులు అనుమతించబోరనే భయంతోవిద్యార్థి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిసింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. వ్యక్తి గత కారణాలతో ఆత్మహత్య చేసుకున్నట్లు యాజమాన్యం ప్రకటించింది.



అరవింద్ ( ఫైల్ పోటో )

సూర్య www.suryaa.com



## స్వీప్ కార్యక్రమంలో భాగంగా స్వీప్ ప్రచార రథంను ప్రారంభించిన - జిల్లా కలెక్టర్ రాజర్షి షా.






**అదిలాబాద్ ఎప్రిల్ 16 సూర్య మేజర్ న్యూస్**

అదిలాబాద్ పార్లమెంట్ ఎలక్షన్ ఫేస్ ఫోర్ మే 13 న పోలింగ్ ఉన్నందున, ఈ సందర్భంగా ప్రతిరోజు జిల్లాలో స్వీప్ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా,అన్నారు. అందులో భాగంగానే మంగళవారం ఈ సి ఐ ఆదేశాల మేరకు సీనియర్ సిటిజన్, పిడబ్ల్యుడి ఓటర్లు , థర్డ్ జెండర్ ఓటర్లు. వీరితో కలిసి స్వీప్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు, ఈ కార్యక్రమంలో నాతోపాటు పాల్గొన్న డిడబ్ల్యుఓ , డివైఎస్ఓ, తహసీల్దార్స్ మావల, అర్బన్, ఇక్కడికి వచ్చిన అంగన్వాడీ టీచర్లు ముఖ్యంగా సీనియర్ సిటిజన్స్, పిడబ్ల్యుడి ఓటర్లు,థర్డ్ జెండర్ తరఫున వచ్చిన రిప్రజెంటేటివ్స్ కి బిఎల్ఓ, సూపర్వైజర్స్ అందరికీ పేరుపేరునా శుభాకాంక్షలు తెలిపారు.ప్రతీ ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని, క్వాలిఫైయింగ్ డేట్ ఏప్రిల్ 1, 2024 వరకు ఎవరైతే 18 సంవత్సరాల నిండినవారు ఉన్నారో వారి పేరు ఓటరు జాబితాలో ఉండాలి, ఓటరు జాబితాలో ఉంటేనే ఓటు హక్కు వినియోగించుకోవచ్చు. దాని కొరకు బి ఎల్ వో లు, ఈ ఆర్ వో గాని ఎమ్మార్వో లు నిన్నటి వరకు అనగా ఏప్రిల్ 15 వ తేదీ వరకు ఫాం 6 తీసుకుని వారిని ఓటరుగా నమోదు చేయడం జరిగిందని తెలిపారు.జిల్లాలో ఉన్న దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్లు, వయో వృద్ధులు ఎన్నికలలో ఓటు వేసి వారి ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఓటు వేయడంతో పాటు, ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు ఓటు వేసే విధంగా చైతన్యం పరచాలని అన్నారు.ట్రాన్స్ జెండర్లు ఓటు వేయడమే కాకుండా, ఓటింగ్ పై అవగాహన కల్పించే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా స్వీప్ ప్రచార రథాన్ని ప్రారంభించారు.పోలింగ్ కేంద్రాల్లో అన్ని సదుపాయాలు ఏర్పాటు చేశామని తెలిపారు.85 సంవత్సారాలు దాటిన వయో వృద్ధులు, 45 శాతం కంటే ఎక్కువ వికలత్వం ఉన్న పోలింగ్ కేంద్రానికి రాలేని స్థితిలో ఉన్న వారికి మాత్రమే హెూమ్ ఓటింగ్ సదుపాయాన్ని కల్పించడం జరుగుతుందని, తక్కిన దివ్యాంగులు అందరూ పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. దివ్యాంగులకు ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద వీల్ చైర్ల ఏర్పాటు, ర్యాంపులు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ జీవన్ రెడ్డి, డి వై ఎస్ ఓ వెంకటేశ్వర్లు , ద్వో, తాసిల్దార్, సీనియర్ సిటిజన్స్ బి ఎల్ ఓస్ , ట్రాన్స్ జెండర్స్, డిపిఆర్ఓ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు పాటల ద్వారా అవగాహన కల్పించడం జరిగింది.

# అర చేతిలో వైకుంటం చూపి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం

**- ప్రజా సంక్షేమాన్ని మాత్రం విస్మరిస్తోంది - బీ.ఆర్.ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు**



**ఆదిలాబాద్ అర్బన్ ,17 ఏప్రిల్ ,సూర్య మేజర్ న్యూస్**

అర చేతిలో వైకుంటం చూపి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని మాత్రం విస్మరిస్తోందని బీ.ఆర్.ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆక్షేపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాహుల్ గాంధీ తరఫున పని చేస్తున్నారో, ప్రధాని మోడీ తరపున పని చేస్తున్నారో స్పష్టం చేయవలసిన అవసరముందని అన్నారు. ఆదిలాబాద్ పట్టణంలోని గాయత్రి గార్డెన్స్ లో మంగళవారం నిర్వహించిన పార్లమెంట్ నియోజకవర్గ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వేలాదిగా తరలివచ్చిన కార్యకర్తల జయజయ ధ్వానాల నడుమ సమావేశానికి హాజరైన కేటీఆర్‌కు మాజీ మంత్రి, బీ.ఆర్.ఎస్ జిల్లా అధ్యక్షులు జోగురామన్న, ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు తదితరులు సాదరంగా స్వాగతం పలికారు. సమావేశంలో భాగంగా పలువురు నేతలు కేటీఆర్‌ను శాలువాలతో ఘనంగా సత్కరించి అభిమానాన్ని చాటుకున్నారు. వేలాదిగా సభకు తరలివచ్చిన కార్యకర్తల జై తెలంగాణ, జై కెసిఆర్, జై బిఆర్ఎస్ నినాదాలతో సభ ప్రాంగణం మారుమోగింది. బూత్ స్థాయి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన నేతలు పార్లమెంట్ ఎన్నికల్లో గులాబి జెండా ఎగిరే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త నడుం బిగించాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజల ముందుంచి,గత బీ.ఆర్.ఎస్ ప్రభుత్వ హయంలో చేసిన అభివృద్ధిని వివరించాలని సూచించారు. ఈ సందర్భంగా శ్రేణులను ఉద్దేశించి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ మాట్లాడుతూ బీ.ఆర్.ఎస్ అధికారంలో ఉన్న సమయంలో పదవులు అనుభవించిన వారు పార్టీని వీడినా... ఎటువంటి ప్రమాదం లేదని, పార్టీకి కార్యకర్తలే బలమని అన్నారు. ఉద్యమ సమయంలోనూ కార్యకర్తలే పార్టీ వెన్నంటి నడిచిన విషయాన్నీ గుర్తు చేశారు. అసెంబ్లీ ఎన్నికల వేళ అనేక హామీలు ఇచ్చి వంద రోజుల్లోనే వాటిని నెరవేరుస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ... ప్రస్తుతం వాటి అమలులో నిర్లక్ష్య వైఖరి వహిస్తోందని మండిపడ్డారు. రెండు లక్షల రుణ మాఫీపై తాజాగా ముఖ్యమంత్రి కొత్త కథ చెప్తున్నారని అన్నారు. విద్యుత్తు, సాగునీరు, రైతుబంధు సహాయం, పంటల కొనుగోలు వంటి అంశాల్లో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమయిందని ఆక్షేపించారు. బీ.ఆర్.ఎస్ ప్రభుత్వ హయంలో రైతన్నలను కడుపులో పెట్టుకుని చూసుకున్నామని, ప్రస్తుతం వారంతా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పదేండ్ల కాలంలో రైతుబంధు ఆర్థిక సహాయం కింద 70 వేల కోట్ల రూపాయలను 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో జమ చేసిన ఘనత బీ.ఆర్.ఎస్ ప్రభుత్వానికే చెల్లిందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తూనే కరవు తీసుకువచ్చిందని, కరెంటు, మంచినీటి వసతి లేక తిరిగి పాత పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తోందన్నారు. పదేళ్ళలో చేసిన అభివృద్ధిని చెప్పుకోలేకపోవడమే ఓటమికి ప్రధాన కారణమని విశ్లేషించారు. దేశంలోనే అత్యధిక ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చింది కేసీఆర్ ప్రభుత్వమేనని, ఉద్యోగులకు అత్యధిక వేతనాలు ఇచ్చామని గుర్తు చేశారు. కరోనా తర్వాత ఎదురైన ఆర్థిక ఇబ్బందులను నిలదొక్కుకుని ప్రభుత్వ సంక్షేమ పతకాలను సమర్ధంగా అమలు చేయడంతో ఉద్యోగులకు వేతనాల విడుదలలో కొంత ఆలస్యం జరిగిందని వివరించారు. తండాలు, గూడల్లో జరిగిన విష ప్రచారాన్ని తిప్పికొట్టలేకపోయామని, ప్రస్తుతం ఆ పరిస్థితి పునరావృతం కావోద్దని హితభోద చేశారు. ప్రజలంతా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పనితీరుపై తీవ్ర అసంతృప్తి తో ఉన్నారని, గ్రామాల్లో ఈ విషయాలపై చర్చించిన బాధ్యత శ్రేనులపై ఉందని సూచించారు. గెలిచిన తొలి ఏడాదే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న రాష్ట్ర ప్రభుత్వం మాటపై నిలబడాలని అన్నారు. గతంలో టేట్ పరీక్షకు నాలుగు వందల ఫీజు ఉంటె గగ్గోలు పెట్టిన కాంగ్రెస్ నేతలు.. ప్రస్తుతం రెండు వేల ఫీజు ఎందుకు వసూలు చేస్తున్నారో చెప్పాలని ప్రశ్నించారు. ఆదివాసిల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టేలా బృహత్తర పథకాలు, కార్యక్రమాలను అమలు చేశామని వివరించారు. అటు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కూడా ప్రజలకు చేసిందేమీ లేదని, ఆదిలాబాద్ లో ఎయిర్ పోర్ట్, సిసిఐ పునరుద్ధరణ వంటి అభివృద్ధి కార్యక్రమాలను నిలిపివేసిన పార్టీకి ఎందుకు వోటు వేయాలని ప్రశ్నించారు. బీజేపీ, బీ.ఆర్.ఎస్ ఒక్కటేనని దుష్ప్రచారం చేసిన వారికి సరైన రీతిలో సమాధానం చెప్పాలని, బీజేపీలో బడా నేతలను ఓడించింది బీ.ఆర్.ఎస్ అభ్యర్తులేనని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన స్థాయికి తగ్గ వ్యాఖ్యలు చేయడం లేదని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ ప్రధానిపై విమర్శలు చేస్తుంటే రేవంత్ రెడ్డి మాత్రం ప్రధానిని బడే భాయ్ అంటూ పొగడ్తలతో ముంచేత్తుతున్నారని అన్నారు. రేవంత్ రెడీ ఎవరి కోసం పని చేస్తున్నారో స్పష్టం చేయవలసిన అవసరముందన్నారు. అధికారం ఎన్నటికీ శాశ్వతం కాదన్న ఆయన కార్యకర్తల్లో పోరాట పటిమ తగ్గలేదని, గ్రామాల్లో ఇప్పటికీ కార్యకర్తలు పటిష్టంగా ఉన్నారని తెలిపారు. ఎంపీ ఎన్నికలతో పాటు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ గ్రామగ్రామాన గులాబి జెండా ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు. దేశానికి బీజేపీ తోనే అసలు ప్రమాదం పొంచి ఉందని, తిరిగి అధికారంలోకి వస్తే రాజ్యాంగం మారుస్తామంటూ ఆ పార్టీ నేతలు బహిరంగ వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. తెలంగాణ గొంతుక పార్లమెంట్‌లో వినబడాలంటే బిఆర్ఎస్ తోనే సాధ్యమని, ప్రజల కోసం బిఆర్ఎస్ నిరంతర పోరాటం సాగిస్తుందని పునరుద్ఘాటించారు.సమావేశంలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్, ఎమ్మెల్సీ దండె విట్టల్, నిర్మల్ జెడ్పీ చైర్మన్ విజయ లక్ష్మి, ఉమ్మడి జిల్లా పార్టీ సీనియర్ నాయకులు బాల్క సుమన్, రమాదేవి, విలాస్, కిరణ్, శ్యామ్ సుందర్, సుభాష్, కొమరం భీం మనవడు సోనేరావు తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ ఫలితాల్లో సత్తా చాటిన ఆచార్య పాఠశాల విద్యార్థిని

**భైంసా,ఏప్రిల్ 16,సూర్య మేజర్ న్యూస్**



భైంసా మండలం మహాగాం గ్రామంలోని ఆచార్య పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న బస్రే వైష్ణవి అనే విద్యార్థిని నవోదయ ఫలితాల్లో సత్తా చాటి సీటు సంపాదించడం జరిగింది.తమ కూతురు నవోదయ పరీక్షలో సత్తా చాటి సీటు సాధించడం పట్ల విద్యార్థిని తల్లిదండ్రులు రూప-సందీప్ హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పాఠశాలప్రిన్సిపాల్మధుకర్విద్యార్థినిని అభినందించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ నేపథ్యం కలిగిన వైష్ణవి కష్టపడి చదివి పోటీలో నిలదొక్కుకొని సీటు సాధించడం ఆనందంగా ఉందని అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థినిని గ్రామస్తులు, పాఠశాల ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

## శ్రీరాముని జీవితం మానవాళికాదర్శం

**భైంసా,ఏప్రిల్ 16,సూర్య మేజర్ న్యూస్**



భైంసా పట్టణంలోని గుజిరి గల్లీ శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో శ్రీసరస్వతి విద్యాపీఠం ఆవిర్భావ దినోత్సవం,శ్రీరామనవమి వేడుకలను ముందస్తుగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమం యొక్క వక్తులు మాట్లాడుతూ శ్రీరాముని గుణగణాలను బాల్యం నుంచి అలవర్చుకోవాలని,శ్రీ రాముని జీవితం మానవాళికి ఆదర్శమని కొనియాడారు.పలువురు విద్యార్థులు శ్రీరాముడు, సీత, లక్ష్మణ, హనుమాన్ వేషధారణలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రబంధాకారిణి సభ్యులు డా.నగేష్,గోపాల్ కిషన్,కాశీనాథ్,శివకుమార్,సురేష్,జి.రాజేశ్వర్, జి.లక్ష్మణ్,నవీన్, ప్రధాన ఆచార్యులు గంగాధర్,ఆచార్యులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ నిర్మల్ జిల్లా స్ఫూర్తి ఆధ్వర్యంలో యంగ్ మైండ్ ప్రోగ్రాం.

### - జిల్లాలోని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి- ఐసిఐ నిర్మల్ జిల్లా స్ఫూర్తి అధ్యక్షులు-వాడేకర్ లక్ష్మణ్



**భైంసా,ఏప్రిల్ 16,సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని విద్యభారతి జూనియర్ కళాశాలలో పదవ తరగతి,ఇంటర్,డిగ్రీ చదువుతున్న,పూర్తి చేసిన విద్యార్థులకు "యంగ్ మైండ్ ప్రోగ్రాం" నిర్వహిస్తున్నట్లు ఐసిఐ నిర్మల్ జిల్లా స్ఫూర్తి అధ్యక్షులు వాడేకర్ లక్ష్మణ్ తెలిపారు.ఇందులో 11 రోజుల వర్క్ షాప్ ట్రెనింగ్,కమ్యూనికేషన్ స్కిల్స్,ఇంటర్వ్యూ స్కిల్స్,లీడర్షిప్ స్కిల్స్,ఆర్టికల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ టూల్స్,చాట్, లక్ష్యాలను ఎలా ఏర్పరచుకోవాలి,టైం మేనేజ్మెంట్,గుడ్ హ్యాబిట్స్ ,యోగ ధ్యానం,వంటి అంశాలను నేర్పించబడతాయని తెలిపారు.ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ ఫౌండర్ గంప నాగేశ్వర రావు 27 సంవత్సరాలుగా తన ఇంపాక్ట్ ఫౌండేషన్ ద్వారా లక్షలాది మంది విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం పై శిక్షణను అందించిన గొప్ప మానవతావాది అని కొనియాడారు.ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ స్ఫూర్తి ఇన్చార్జి శ్యాం రాథోడ్ ఎస్యూటివ్ డైరెక్టర్ ఇన్చార్జి గా ఉన్నారు.

## హనుమాన్ మాల తీస్తేనే పరీక్ష రాయాలి

### - మదర్ థెరిస్సా స్కూల్ ప్రిన్సిపాల్



**లక్షెట్టిపేట. సూర్య మేజర్ న్యూస్**

హనుమాన్ మాల వేసుకున్న కారణంతో విద్యార్థిని స్కూల్ యజమాన్యం పరీక్ష రాసేందుకు అనుమతించలేదు. మదర్ థెరిస్సా స్కూల్ లో చదువుతున్నాడు అయితే అతడు ఇటీవలే ఆంజనేయ స్వామి మాల వేసుకుని పరీక్ష రాసేందుకు స్కూలుకు వెళ్లగా ప్రిన్సిపాల్ మాల తీస్తేనే పరీక్ష రాయాలి విద్యార్థికి చెప్పగా విషయం కాస్త బయటకు తెలియడంతో హనుమాన్ భక్తులు పెద్ద సంఖ్యలో పాఠశాలకు వెళ్లగా యజమాన్యం తీరుకు వ్యతిరేకంగా ఆంజనేయ స్వాములు ఆందోళన చేపట్టారు.

## ఏప్రిల్ 20వ తేదీన రాజీవ్ చౌక్ నందు దివ్యాంగులకు బస్సు పాసులు జారీ

**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 16, సూర్య మేజర్ న్యూస్.**

క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రామకృష్ణాపూర్ పట్టణంలో గల రాజీవ్ చౌక్ నందు ఏప్రిల్ 20వ తేదీన శనివారం రోజున ఆర్టీసీ రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఆర్టీసీ బస్సు పాసులు జారీ చేయడం జరుగుతుంది అని, బస్సు పాస్ లేని దివ్యాంగులు అలాగే బస్సు పాస్ రెన్యూవల్ కావాల్సిన వారు ఎవరైనా ఉంటే ఆధార్ కార్డు, సదరన్ సర్టిఫికెట్, ఒక పాస్ ఫోటో 50 రూపాయలు తీసుకుని వచ్చినట్లయితే ఆర్టీసీ సంస్థ వారు బస్ పాస్ ఇవ్వడం జరుగుతుంది అని, ఈ అవకాశాన్ని దివ్యాంగులు సద్వినియోగపరుచుకోవాలని అమ్మ వికలాంగుల సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు మారపల్లి నరేష్ (8801620256 ) పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశాడు.



## పార్లమెంట్ ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వహించాలి

### -మాస్టర్ ట్రైనర్ శ్రీనివాస్

**నిర్మల్ ఏప్రిల్ 16, సూర్య మేజర్ న్యూస్**

పార్లమెంట్ ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వహించాలని మాస్టర్ ట్రైనర్ శ్రీనివాస్ అన్నారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఫ్లయింగ్ స్క్వాడ్ టీం(ఎఫ్.ఎస్.టీ), వీడియో వివింగ్ టీం ( వీవీటి), స్టాటిక్స్ సర్వేలెయిన్స్ టీం (ఎస్.ఎస్.టీ) లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల విధులు పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. రాజకీయ





పార్టీల ప్రచార కార్యక్రమల్లో ఓటర్లను ప్రలోభపెట్టే వాగ్దనాలు ఎన్నికల సంఘం చట్టాలకు విరుద్ధమని, వాటిని నియంత్రించాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులెవరు పార్టీలకు అనుకూలంగా కార్యక్రమాలలో పాల్గొన్న రాదని, సామాజిక మాధ్యమాల్లో పార్టీల అనుకూల, వ్యతిరేఖ పోస్టులు పెట్టరాదని అన్నారు. ఎన్నికలకు 48 గంటల ముందు నుంచి ఎటువంటి ప్రచార కార్యక్రమాలకు అనుమతి లేదని అన్నారు. పోలింగ్ కేంద్రానికి వంద మీటర్ల దూరంలో పార్టీల ప్రచారం నిషేధమని తెలిపారు. రాత్రి 10 గంటలు దాటితే ఎన్నికల ప్రచారం చేయరాదని అన్నారు. సరైన పత్రాలు లేకుండా 50 వేలకు మించి నగదు తీసుకెళ్లరాదని తెలిపారు. అనంతరం సీ విజిల్ యాప్ పై, ఎన్నికల సంఘం టోల్ ఫ్రీ నంబర్ 1950 పై అధికారులకు ఈడీఎం నదీమ్ అవగాహనా కల్పించారు. సీ విజిల్ లో వచ్చిన ఫిర్యాదులపై ఖచ్చితంగా వంద నిమిషాల్లోపు పరిష్కరించేలా ఉండాలని అన్నారు. సీ విజిల్ యాప్ అంశాలపై క్లుప్తంగా వివరించారు. ఈ ఎస్ఎంఎస్ యాప్ గురించి అధికారులకు అవగాహనా కలిపించారు. వాహనాల తనిఖీల సమయంలో పట్టుబడ్డ నగదు, ఇతర వస్తువులకు సంబంధించిన వివరాల నమోదు ప్రక్రియను వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డీ ఎల్ ఎం టీ లు శ్రీనివాస్, ఎఫ్.ఎస్.టీ లు, వివిటీ లు స్టాటిక్స్ ఎస్.ఎస్.టీ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 33 కెవి ఫీడర్ లైన్ పనులను పూర్తిచేసిన సిబ్బందిని అభినందించిన ఎస్ ఈ జీవంతరావు చౌహాన్

**సోన్ ఏప్రిల్ 16 సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని 33 కెవి సోన్ ఫీడర్ పోచంపాడు నుండి సోన్ వరకు మిడిల్ పోల్స్ కండక్టర్ మార్చుడు పనులను మంగళవారానికి పూర్తిచేసిన సిబ్బందిని నిర్మల్ జిల్లా ఎస్ ఈ జీవంత రావు చౌహన్, డి ఈ నాగరాజు, ఏడిఈ రవి అభినందించారు. సోన్ ఏఈ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోన్ సిబ్బంది అందరూ కలిసి కొత్తగా వేసిన లైను ఛార్జ్ చేయడంపై, ఎప్పుడో బ్రిటిష్ కాలంలో వేసిన లైను మరమ్మత్తులు చేసి కొత్తగా పోల్స్ వేసి వినియోగదారులకు రాబోయే వంద సంవత్సరాలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చేసినందుకు ఏ ఈ శ్రీనివాసును, సిబ్బందిని అభినందించి ఎస్ ఈ జీవంతరావు పనులను పరిశీలించి హర్షం వ్యక్తం చేశారు.



## కేంద్ర ప్రభుత్వ పథకాల గూర్చి ఉపాధి హామీ కూలీలకు అవగాహన

### - బిజెపి జిల్లా అధ్యక్షుడు అంజు కుమార్ రెడ్డి



**సోన్, ఏప్రిల్ 16 సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని పాకుపట్ల గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గూర్చి అవగాహన కల్పిస్తూ, ప్రచారం చేసిన బిజెపి జిల్లా అధ్యక్షుడు అంజు కుమార్ రెడ్డి. బూత్ విజయ్ అభియాన్ లో బాగంగా బూత్ 138,139,140,141 లో లాభార్థీ సంపర్క్ కార్యక్రమం చేయడం జరిగింది.ఇందులో బాగంగా కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్దిదారులని కలిసి పది సంవత్సరాలో మోడి ప్రభుత్వం ద్వార పోందిన లబ్ధిని వివరిస్తూ రాబోయే 5సంవత్సరాలలో భాజప ప్రభుత్వం చేయబోయే పనుల గురించి వివరించడం జరిగిందని, ఉపాధి హామీ పనులకు కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు వస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు బర్ల హరీష్ రెడ్డి , మార గంగారెడ్డి , మేకల ఆశోక్ ,మార గోవర్ధన్ ,ముత్యంరెడ్డి,నాగరాజు, ఉదయ్,రమేష్, రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎంల తరలింపులో అత్యంత జాగ్రత్తగా వ్యవహారించాలి

### - ఈవీఎం యంత్రాలను పంపిణి

### - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**నిర్మల్ ప్రతినిధి ఏప్రిల్ 16, సూర్య మేజర్ న్యూస్**

ర్యాండమైజేషన్ పూర్తయిన ఈవీఎం యంత్రాలను సేగ్రిగేషన్ ప్రక్రియ పూర్తిచేసి నియోజికవర్గాల వారీగా అందించడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తెలిపారు.మంగళవారం కలెక్టరేట్ సమీపంలోని ఈవీఎం గోదాంను అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లతో కలిసి ఆయన సందర్శించారు. స్ట్రాంగ్ రూమ్ ల సీల్ ను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తెరిచి ఈవీఎం యంత్రాలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిర్మల్, ఖానాపూర్, ముధోల్ నియోజకవర్గాల లో ఈవీఎం యంత్రాల సంఖ్య ప్రకారం స్ట్రాంగ్ రూమ్ లలో జాగ్రత్తగా భద్రపరచాలని అధికారులను ఆదేశించారు. ఈవీఎం ల తరలింపులో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ లు రత్నాకళ్యాణి, కోమల్ రెడ్డి, జీవాకర్, ఎన్నికల సూపరింటెంట్ శ్రీనివాస్, ఆయా రాజకీయ పార్టీల నేతలు మజార్, శ్రావణ్ రెడ్డి, గాజుల రవి, అధికారులు, సిబంది, తదితరులు పాల్గొన్నారు.





## పరిసరాల పరిశుభ్రతకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి
### - జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్
### - పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరం చేపట్టాలి



**నిర్మల్ ఏప్రిల్ 16, సూర్య మేజర్ న్యూస్**

పరిసరాల పరిశుభ్రతకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు.మంగళవారం పట్టణంలోని ఈద్ గాం, శివాజీ చౌక్ లలోని కుడళ్లను, డ్రైనేజీలను పరిశీలించి అధికారులకు ఆయన పలు సూచనలు చేసారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పరిసరాల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యతనివ్వాలని పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరం చేపట్టాలని మున్సిపల్ అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. పట్టణంలోని ప్రతి ఇంటినుండి తడి, పొడి చెత్తను వేరు వేరుగా సేకరించి డంపింగ్ యార్డుకు తరలించాలని సూచించారు. ప్రధాన కూడళ్ళు, రహదారులు, డ్రైనేజీలను శుభ్రంగా ఉంచాలని అన్నారు. రోడ్లపై చెత్త వేస్తే షాప్, హొటల్, మాల్స్, హాస్పిటల్స్ యజమానులపై అపరాద రుసుము విధించాలని ఆదేశించారు. పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వందశాతం ఆస్తి పన్ను వసూలును పూర్తి చేయాలనీ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, మున్సిపల్ కమిషనర్ రాజు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరం పై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి
### - ఐదుగురు జూదరుల పట్టివేత, ఒకరు పరార్



**మందమర్రి టౌన్, ఏప్రిల్ 16, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలోని చెత్తాపూర్ గ్రామ సమీప ప్రాంతంలోని పేకాట స్థావరంపై రామగుండం టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి చేసి పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకోగా, ఒకరు పరారయ్యారని, వారి వద్ద నుండి ఐదు సెల్ ఫోన్లు, నాలుగు ద్విచక్ర వాహనాలు 18,490రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్ ఫోర్స్ సీఐ, ఎస్ఐ లు తెలిపారు. పట్టుబడిన వారిలో పట్టణానికి చెందిన సింగరేణి ఉద్యోగులు కనుకుంట్ల నర్సయ్య, సముద్రాల రమేష్, ప్రైవేట్ ఉద్యోగి గంగారపు రామకృష్ణ, బార్బర్ షాప్ నిర్వాహకుడు గుంజపడుగు సంపత్, రిటైర్డ్ సింగరేణి ఉద్యోగి మామిడాల శంకర్ లు, అదేవిధంగా పరారైన వారిలో మంచిర్యాలకు చెందిన లోకిని ప్రశాంత్ లు ఉన్నారని తెలిపారు. వీరి వద్ద నుండి హీరో ఫ్యాషన్ ప్రో, హీరో హొండా ప్యాషన్ ప్లస్, హీరో హెచ్ఎఫ్ డీలక్స్, హీరో గ్లామర్ మొత్తంగా నాలుగు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నామని టాస్క్ ఫోర్స్ పోలీసులు తెలిపారు.

## గుడుంబా అమ్ముతున్న వ్యక్తిపై కేసు నమోదు

**పెంబి,ఏప్రిల్ 16,సూర్య మేజర్ న్యూస్:**



అక్రమంగా నిషేధిత గుడుంబా అమ్ముతున్న వ్యక్తి పై కేసు నమోదు చేసినట్టు పెంబి ఎస్సై ఎస్సై శంకర్ తెలిపారు. మండలంలోని రామ్ నగర్ గ్రామంలో ఓ వ్యక్తి నుండి అమ్మకానికి సిద్ధంగా ఉన్న 10 లీటర్ల గుడుంబా పాకెట్లను స్వాదినం చేసుకొని నేరస్తుడిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఇందులో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టణ అధ్యక్షుడు వేమూరి అశోక్ ఆధ్వర్యంలో బిజెపి అభ్యర్థిని గెలిపించాలని గడపగడపకు ప్రచారం

**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 16, సూర్య మేజర్ న్యూస్.**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పిలుపుమేరకు మంగళవారం క్యాతనపల్లి మున్సిపాలిటీ 19వ వార్డు 70వ బూతులో బిజెపి పట్టణ అధ్యక్షులు వేముల అశోక్, రామకృష్ణాపూర్ బిజెపి ఇన్చార్జి రెడ్డిమోహన్, అధ్యక్షన శక్తి కేంద్ర ఇన్చార్జి ముద్దసాని శ్రీనివాస్,70వ బూతు కోఆర్డినేటర్ వేముల సరస్వతి ఆధ్వర్యంలో గడపగడపకు తిరుగుతూ నరేంద్ర మోడీ స్టిక్కర్లను డోర్ డోర్ కు అతికిస్తూ దేశంలో మరోసారి నరేంద్ర మోడీని ప్రధానమంత్రిగా గెలిపించాలని



కావున అందరూ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గెలిపించాలని కోరుకుంటూ బీ జోన్ సెంటర్లోని వివిధ షాపు యజమానులను కలుస్తూ వివరిస్తూ కేంద్రంలోని నరేంద్ర మోడీ చేస్తున్నటువంటి పథకాలను వివరిస్తూ వచ్చే పార్లమెంట్లో బిజెపి సంబంధించిన అభ్యర్థులను గెలిపించాలని కోరడం జరిగింది, పట్టణంలోని శ్రీనివాస్ నగర్. అబ్రహం నగర్. ప్రగతి కాలనీ. లెనిన్ నగర్. అంబేద్కర్ కాలనీ. బిజోన్ సెంటర్ .సి-2 కోటర్స్ . శేషు పల్లి. అమరావతి. ఏరియాలో ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి మాసు సత్యనారాయణ . బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు వైద్య శ్రీనివాస్, బిజెపి పట్టణ కార్యదర్శి పాకాల ప్రభాకర్. బీజేవైఎం పట్టణ ప్రధాన కార్యదర్శి బద్రి సతీష్. బిజెపి మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు పాకాల శ్రీలత, బిజెపి పట్టణ నాయకులు ఉరుసు నరసయ్య. బిజెపి సీనియర్ నాయకులు గజ్జల వెంకన్న, బూతు అధ్యక్షులు మామిడాల రాజయ్య. గాజంగి సంతోష్. బేరాఅశోక్ పాల్గొన్నారు.

## డ్రగ్స్ అవగాహన సదస్సు పోస్టర్లను ఆవిష్కరణ.

**బెల్లంపల్లి టౌన్ ఏప్రిల్ 16 సూర్య మేజర్ న్యూస్**

బెల్లంపల్లి వివిధ వాహనాలకు రైల్వే స్టేషన్లో ప్రజల అవగాహన కోసం డ్రగ్స్ అవగాహన పోస్టర్లను అతికించిన టూ టౌన్ ఎస్ఐ



రూరల్ సీఐ వారు మాట్లాడుతూ సమాజంలో యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మత్తు పదార్థాలతో తమ భవిష్యత్తును అంధకారంలో తీసుకుపోవద్దని వారు అన్నారు యువత బాగుంటేనే దేశానికి వెన్నుముకల ఉంటారని అలాంటి యువత చెడు మార్గంలో నడిస్తే దేశానికి నష్టమని అందుకే ప్రతి ఒక్కరూ చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో టూ టౌన్ ఎస్ఐ పోలీస్ కానిస్టేబుల్స్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కోరేగట్టు అంజన్నను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన సిఐ, ఎస్ఐ

**మందమర్రి టౌన్, ఏప్రిల్ 16, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి మండలం మేదారం గ్రామ పరిధిలోని కోరేగట్టు అంజన్న స్వామి ఆలయాన్ని మంగళవారం మందమర్రి సిఐ కె శశిధర్ రెడ్డి, పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ లు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి, ఆలయ కమిటీ సభ్యులు వారిని ఘనంగా నిర్వహించారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, భక్తులకు స్వయంగా వడ్డన చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## హుషారెత్తించిన వివేకవర్ధిని డిగ్రీ కళాశాల వీడ్కోలు సభ



**మందమర్రి టౌన్, ఏప్రిల్ 16, సూర్య మేజర్ న్యూస్.**

హుషారెత్తించిన నృత్యాలతో మంచిర్యాల వివేకవర్ధిని పీజీ & డిగ్రీ కళాశాల వీడ్కోలు సమావేశాన్ని మంగళవారం మందమర్రి పట్టణంలోని సాయిమిత్ర గార్డెన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఈ టివి జబర్దస్త్ ఫేమ్ వెంకీ



మంకీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఉదారి చంద్రమోహన్ గౌడ్ తో కలిసి వెంకీ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ చంద్రమోహన్ గౌడ్ ఉదారి మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఎప్పటికప్పుడు నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని విద్యార్థులకు సూచించారు. నిరంతర కృషి క్రమశిక్షణతోనే విజయం సాధించవచ్చని, ఓర్పు అంకితభావంతో కష్టపడి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనపరచాలని విద్యార్థులను చైతన్యపరిచి వారి భవిష్యత్తుకు ఆశీస్సులు అందించారు. కోల్ బెల్ట్, పారిశ్రామిక ప్రాంతమైన మంచిర్యాల జిల్లాలో వివేకవర్ధిని పీజీ & డిగ్రీ కళాశాలలో అత్యుత్తమమైన విద్యతోపాటు విద్యార్థికి ఉద్యోగ సాధనకు అవసరమైన నైపుణ్యాన్ని, అత్యుత్తమైన ఉపాధ్యాయులచే అందించడం జరుగుతుందని వారు తెలిపారు. అనంతరం జబర్దస్త్ వెంకీని చంద్రమోహన్ గౌడ్ శాలువాతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. అనంతరం కమెడియన్ వెంకీ చేసిన హాస్యం అందరినీ కడుపుబ్బా నవ్వించింది. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలతో ఈ సమావేశంలో హుషారెత్తించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, అధ్యాపకులు సతీష్, రాజేష్, శారీన, శ్రీలేఖ, సమీర్, చైతన్య, విశ్వజ, రాజేష్ వంశీ, చిరంజీవి, పవిత్ర, తిరుమల, కళాశాల యాజమాన్యం, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## నీటి కొరతకు చర్యలు తీసుకుంటాం.ఎంపీవో రత్నాకర్
### - ఎంపీవో రత్నాకర్ రావు

**పెంబి,ఏప్రిల్ 16, సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని మారుమూల గ్రామలైన దొందారి, చాకిరేవులో తాగడానికి నీరు లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సోమవారం పలు వార్త పత్రికలలో కథనాలు ప్రచురితం అవగా పెంబి మండల ఎంపీఓ చిక్యాల రత్నాకర్ రావు స్పందించి మంగళవారం ఆయా గ్రామాలను సందర్శించి గ్రామస్థులు ఎదురకొంటున్న సమస్యలను పరిశీలించారు. గ్రామ పంచాయతీ నీటి ట్యాంకర్ తో నీటిని సరఫరా చేసారు. ఆ గ్రామంలో మూసివేసిన బోర్లను తిరిగి ప్రారంభించి సమస్యను పరిష్కారించాలని గ్రామస్తులు కోరినట్లు తెలిపారు.

